# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 294 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.12.02.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను


నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## చిరంజీవి నోటా జనసేన మాట?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

మెగాస్టార్ చిరంజీవి. ఆయన సినీ కెరీర్ ఎంత ఇంట్రెస్టింగో..పొలిటికల్ అడుగులు కూడా అంతే ఇంట్రెస్టింగ్ ప్రజారాజ్యం పార్టీ పెట్టి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోకముందే.. కాంగ్రెస్‌లో విలీనం చేసి..రాష్ట్ర విభజన తర్వాత నో పాలిటిక్స్ అనేశారు. బిగ్ బాస్ కానీ గత రెండు మూడేళ్ళ గా ఆయన మళ్లీ పాలిటిక్స్ వైపు అట్రాక్ట్ అవుతున్నా రన్న టాక్ వినిపిస్తోంది. దేశ ప్రధాని మోదీతో పాటు, పలువురు రాజకీయ ప్రము ఖులతో చిరు సన్నిహితంగా ఉంటడం ఆ ప్రచారానికి బలం చేకూరుస్తుంది. ఈ నేపథ్యంలో చిరు పొలిటికల్ రీఎంట్రీ ఖాయమన్న వార్తలు ఊపందుకున్నాయి. సరిగ్గా ఇదే టైమ్‌లో బాస్ మరో బాంబ్ పేల్చేశారు. ఏకంగా ఓ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో జై జనసేన అనేశారు. ఫస్ట్ టైమ్ చిరంజీవి నోటీ నుంచి జనసేన ప్రస్తావన రావడం హాట్ టాపిక్ గా మారింది . ఫ్యాన్స్‌తో కలిపి చిరు వాయిస్ వినిపించారా? లేక ఫ్లోలో మాట్లాడేశారో తెలియదు కానీ..చిరు నోట జనసేన మాట రావడం మాత్రం..అటు సినీ, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది. ప్రజారాజ్యం, జనసేనపై కీలక వ్యాఖ్యలు చేశారు చిరు. జై జనసేన అని అన్నారు. ప్రజారాజ్యం పార్టీనే జనసేనగా మారిపోయిందన్న మెగాస్టార్..ఐయామ్ వెరీ హ్యాపీ అంటూ చెప్పుకొచ్చా రు. చిరంజీవి వ్యాఖ్యలతో అటు మెగా, ఇటు జనసేన అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. మెగాస్టార్ కామెంట్స్ మాత్రం పొలిటికల్‌గా తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశం అయ్యాయి.

## ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న భక్తుల రద్దీ

యు పి హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 11 త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు ఇప్పటివరకు 44 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు ప్రయాగ్‌రాజ్ వెళ్లే మార్గాల్లో వాహనాల రద్దీ జబల్‌పుర్–ప్రయాగ్‌రాజ్ మార్గంలో నిలిచిన వాహనాలు కాశీ, అయోధ్యలకు పోటెత్తుతున్న భక్తులు కాశీలో పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు రెండు రోజుల పాటు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని.. మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ సూచన ఈనెల 26తో ముగియనున్న మహా కుంభమేళా



## 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్ చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 11 ఏపీ పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీ.ఎం చంద్రబాబు వెల్లడించారు. 2కిలోవాట్ల వరకు ఎస్ ఎస్ టి.లకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తామని చెప్పారు. ఈ పథకం అమల్లో బ్యాంకులూ భాగస్వామ్యం కావాలని బ్యాంకర్లతో భేటీలో సీ.ఎం కోరారు. ఈ పథకంతో అవసరాలకు ఉచితంగా విద్యుత్ పొందడమే కాకుండా, ఉత్పత్తి అయ్యే విద్యుత్తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి తో మందకృష్ణ మాదిగ భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఈరోజు భేటీ అయ్యారు. ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి సీఎం నివాసంలో ఆయన సమావేశమయ్యారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలోని లోపాలను సీఎం రేవంత్ దృష్టికి మందకృష్ణ తీసుకెళ్లను న్నారు. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లపై సీఎంతో చర్చిస్తున్నారు. ఈ సమావే శంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగిస్తున్నా మంటూనే అందులో ఉన్న లోపాలపై చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి, తనకు అవకాశం ఇవ్వాలని మందకృష్ణ మాదిగ సోమవారం లేఖ రాసిన విషయం విదితమే. జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాల వల్ల మాదిగలు, మరికొన్ని దళిత కులాల హక్కులు, వాటా, అస్తిత్వం, భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. కాబట్టి ఈ అంశాలపై సూచనలు చేయడానికి అవకాశం ఇవ్వాలని మందకృష్ణ లేఖలో పేర్కొన్నారు.

## 60ఏళ్ల కల 30ఏళ్ల పోరాటం శాశ్వత విజయం కాబోతుంది.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న విషయం లో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఏబిసి విజయం సాధించడంలో క్రియాశీలక పాత్ర నిర్వహించిన డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్


## రేపటి నుంచి మేడారం మినీ జాతర



ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

నాలుగు రోజులపాటు సాగనున్న మేడారం జాతర మొక్కులు చెల్లించుకున్న భక్తులు మేడారం లో ప్రభుత్వం ఏర్పాట్లు మేడారం అమ్మవార్లను దర్శించుకునేందుకు వేలాదిగా తరలివస్తున్న భక్తులు..

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేవాలయాల పర్యటన



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన. జ్వరం నుంచి కోలుకున్న పవన్. ఈ నెల 12, 13, 14 తేదీల్లో కేరళ, తమిళనాడులోని అనంత పద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుస రామస్వామి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాల సందర్శన. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ కల్యాణ్ పర్యటనకు ప్రాధాన్యత.

## రెండు రోజుల పాటు శవానికి ట్రీట్మెంట్ హెల్త్ మినిస్టర్ సీరియస్

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 11 హైదరాబాద్ మియాపూర్ సిద్ధార్థ హస్పటల్ ఘటనపై హెల్త్ మినిస్టర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు శవానికి ట్రీట్ మెంట్ చేయడంపై విచారణకు ఆదేశించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలంటూ అధికారులను ఆదేశించారు. మినిస్టర్ ఆదేశాలో ఫిబ్రవరి 10న ఆరోగ్యశాఖ అధికారులు మియాపూర్ లోని సిద్దార్థ్ హాస్పిటల్ కు వచ్చారు. హాస్పిటల్ లో తనిఖీలు చేశారు. అయితే సిద్దార్థ్ హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బంది మీడియాను లోపలికి అనుమతించలేదు. కడప జిల్లాకు చెందిన సుహాసిని(26) కండ్లు తిరిగి పడిపోవడంతో నెల రోజుల క్రితం సిద్దార్థ్ హాస్పిటల్కు తీసుకొచ్చారు. అయితే చికిత్స




పేరుతో లక్షలు వసూలు చేశారని, ఇంకా డబ్బులుకట్టలేని పరిస్థితి రావడంతో నిమ్స్కు తీసుకెళ్లాలని చెప్పారని మహిళ కుటుంబ సభ్యులు చెప్పారు. నిమ్స్ కు తరలించగా సుహాసిని అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారని పేర్కొన్నారు. దీంతో శనివారం సుహాసిని ఫ్యామిలీ మెంబర్స్సిద్దార్థ్ న్యూరో హాస్పిటల్ ముందు ఆందోళన చేశారు. రెండు, మూడు రోజుల క్రితమే చనిపోయినా తమకు సమాచారం ఇవ్వకుండా ట్రీట్మెంట్ పేరుతో డ్రామాలాడారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పేరుకుపోతున్న ఫైళ్లు, రెడ్ టేపిజంపై సీఎం చంద్రబాబు సీరియస్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11 ఫైళ్ల క్లియరెన్స్‌లో ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? అంతా ఆన్‌లైన్‌లో ఉన్నప్పుడు కార్యదర్శులు ఫైళ్లను ఏడాది పాటు పెట్టుకుంటే ఎలా? ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి.. వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి కొందరిని ఎత్తి చూపడానికి ర్యాంకుల నివేదిక ఇవ్వలేదు వ్యవస్థను సమర్థవంతంగా నడపాలన్నదే మా లక్ష్యం ఈ–ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్ ప్రక్రియ వేగవంతం చేయాలి ఫైళ్ల ఆలస్యానికి కారణాలు తెలుసుకోవాలి : సీఎం చంద్రబాబుక్యూఆర్ కోడ్‌తో డిజిటల్ రేషన్ కార్డులు : ఐటిశాఖ మంత్రి లోకేష్ : త్వరలో పౌరులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని, తద్వారా పౌరులు రేషన్ పొందే సదుపాయం




సులభతరం అవుతుందని ఐటి, ఆర్‌టిజిఎస్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ గవర్నెన్స్‌లో ఇంటిగ్రేటెడ్ కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ఆయన వాట్సాప్ గవర్నెన్స్‌పై మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు గ్రామలలో ధర్నా చేసే నైతిక హక్కు లేదు

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి

నివాస్ న్యూస్ నర్సంపేట

నల్లబెల్లి మండలకేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజాసమస్యలు గాలికి వదిలేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకొని అభివృద్ధిని మరిచి రైతులను పట్టించుకోకుండా కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే పథకాలు అందించి నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర అకాల వర్షం వల్ల వంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా భూమిలేని బిఆర్ఎస్ నాయకులకు నష్టపరిహారం అందించిన చరిత్ర మీదిమీకు పదేండ్ల పాలనలో మీరు చేసిందేమి? అగ్గిపెట్టెంత ఇంటిలో కొడుకు కోడలు ఎ కూతురు అల్లుళ్ళు ఇంటి యజమానులు ఎక్కడుంటారు. మేము కట్టిస్తాము డబుల్ బెడ్ రూం రైలు డబ్బంతా ఇల్లు అని పేదల ఇండ్లను ఉడిపికిచ్చి పందిరేపిస్తిరి కదా ! దళితులకు సీఎం చేస్తా దళితులకు 3 ఎకరాల భూమిస్తా అంటిరి ఇచ్చినారా నిరుద్యోగ భృతి అంటివి ఇంటికో ఉద్యోగం అంటిరి కనీసం ఊరికో ఉద్యోగమిచ్చారా ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేని మీపాలన కాలంలో పుట్టిన పిల్లలకు రేషన్ కార్డులో నమోదు చేయలేని మీరు ధర్నా చేయడమా! కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న రైతురుణమాఫీ, మహిళలకు ఫ్రీబస్, 500 రూ॥ఎకు గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుల గణన, బీసీ రిజర్వేషన్ ,ఆత్మీయ భరసా లాంటి పధకాలు ప్రజలకు అందుతుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రియతమా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక



బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అబద్దాపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు మీరు చెప్పే బూటక మాటలను ప్రజలు విశ్వసించడం లేదు ఆ ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మండలం ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్ మండల కార్యదర్శి జెట్టి రామూర్తి ఇంద్ర రెడ్డి కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి ఎస్ టీ సెల్ మండలం అధ్యక్షులు బౌసింగ్ నాయకులు జిల్లా మునీందర్ తేజవత్ సమయ్య నాయక్ బీసీ సెల్ మండలం వైస్ ప్రెసిడెంట్ వైనాల పవన్ రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి మాజీ సర్పంచ్ లు పోలుదసారి భద్రయ్య శంకరయ్య జరుపుల రమేష్ పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ బోనాల పండుగకు హాజరైన మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్

నర్సంపేట మండలం ద్వారక పేట, సర్వాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకఎల్లమ్మ బోనాలపండుగ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై గౌడ సంఘం కమిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మొదట ద్వారక పేట, సర్వాపురం గ్రామాల్లోని గౌడ కులస్తులు, బంధువులతో కలిసి పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో సర్వాపురం లోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి తరలి రావడం జరిగింది. అనంతరం బోనాలను గౌడ కులస్తుల ఆరాధ్య దేవత ఐన రేణుక ఎల్లమ్మకు ఆపదల నుంచి కాపాడమని, ఒడి బియ్యం, వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులకు ఉండాలన్నారు. వృత్తి నిర్వహించుకునే క్రమంలో గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు లతో పాటు కాపాడాలని కోరుకున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. అలాగే నర్సంపేట ఆబకారి శాఖ సీఐఆర్. నరేష్ రెడ్డి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు

గుండెబోయిన రమేష్ గౌడ్,సర్వాపురం, ద్వారకపేట గౌడ సంఘం కమిటీ సభ్యులు కందుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, బూర్గు సాయి గౌడ్, బూర్గు చరణ్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, బూర్గు కట్టన్న గౌడ్, గోపగాని రాజు గౌడ్, మండ రవి గౌడ్, మేరుగు రమేష్ గౌడ్, బూర్గు సాంబయ్య గౌడ్, కందుకూరి ఎల్లా గౌడ్, మేరుగు కుమారస్వామి గౌడ్, బూర్గు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## హ్యాండ్ బుక్ పై ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి
## సజావుగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు
## శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం, ఫిబ్రవరి -11: జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -2025 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నామినేషన్లు నమోదు, నామినేషన్ల స్క్రూటినీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు, వ్యాలీడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని తెలిపారు. మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఫారంను యధావిధిగా ఎటువంటి మార్పులు లేకుండా స్టేజి 1 రిటర్నింగ్ అధికారి జారీ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ కార్యాలయాలు గుర్తించాలని, అక్కడ చుట్టు పక్కల నిర్దేశించిన పరిధిలో ఎటువంటి రాజకీయ ర్యాలీలు జరగడానికి వీలు లేదని, నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన తూ.చా. తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ గదిలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతిపాదితులను మాత్రమే అనుమతించాలని అన్నారు. ప్రతి రోజు మనకు వచ్చిన నామినేషన్ వివరాల జాబితాను ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. 3 రోజుల పాటు వచ్చిన నామినేషన్ లను 4వ రోజు స్క్రూటినీ చేయాలని, అభ్యర్థి వయస్సు, కులం, నామినేషన్ ఫారం పూర్తిగా నింపారా, సంతకాలు ఉన్నాయా, వివరాలు నింపకుండా ఖాళీగా ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని అన్నారు. రిజర్వ్ కేటగిరి సీట్లలో కుల ధృవీకరణ పత్రం చాలా కీలకమని అన్నారు. తిరస్కరించిన నామినేషన్ పై అప్పీల్, నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసిన తరువాత పోటీ అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు పారదర్శకంగా గుర్తుల కేటాయింపు చేయాలని, అనంతరం సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని అన్నారు.

సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం నేరమని, దీనికి సంబంధించి సెక్షన్ లతో సహా రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్టేజి -2 రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పి.ఓ, ఓ.పి.ఓ. లను అవసరమైన మేర ఉన్నారో లేదో పరిశీలించాలని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన అనుమతుల జారీ, ప్రచార నిబంధనలు తెలుపడం వంటివి పరిశీలించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు, పోలింగ్ నాడు పాటించాల్సిన విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికలు, పోలింగ్ సంబంధించి రిపోర్ట్ లను సకాలంలో పంపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మనం మొదటిసారి ఎన్నికలు నిర్వహిస్తున్నామనే ఆలోచనతో పని చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడమే మన ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో దేశం నిలబడటంలో ఎన్నికలు చాలా కీలకమని, దీనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సన్నద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయాలని, నోటిఫికేషన్ జారీ చేసిన 3 రోజుల లోపు ప్రతి రోజూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ పేపర్లలో ఖాళీగా ఏమీ ఉంచవద్దని, సంతకాలు పెట్టిన నామినేషన్ పత్రాలను మాత్రమే ఆమోదించాలని అన్నారు. అభ్యర్థి ఎన్ని వార్డులలో నైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ ఉపసంహరణ గడువు లోపు పోటీ చేసే వార్డు మినహా మిగిలిన వార్డు లలోని నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్థికి స్క్రుటిని తేదీ, సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని, స్క్రుటిని తర్వాత అసంపూర్ణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని, ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని, 7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని, 3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాగనూర్ లో.53.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 53.మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, శాధీముభరక్ చెక్కులను పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమం లో మండల ప్రభుత్వ అధికారులు మరియు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కున్సిలో ఘనంగా రేణుక యల్లమ్మ జాతర





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం కున్సి గ్రామంలో అమ్మవారు గంగాస్నానానికి క్రిష్ణ నదికి వెళ్లి భారీ శోభ యాత్ర తో ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా క్షిరాలింగ మహా స్వామి పాల్గొనగా పల్లకిసేవ గ్రామ పురవీదుల గుండా జయ జయ కారాల మధ్య డప్పు, డోళ్లువాయిద్యాలనడుమ డీజే సౌండ్ తో మహిళలు పునాకాలతో గుడికి చేరుకొని ఆలయ ప్రధాన అర్చకులు శరణప్ప, మహేష్ తాత,శ్రీకాంతచారిప్రతేక పూజా అమ్మ వారికీ అలంకారం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు నిర్వహించడం జరిగింది

# తెలంగాణలో బీర్ల ధరలు పెంపు

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 11 మందుబాబులకు పెద్ద షాకిచ్చింది తెలంగాణ ప్రభుత్వం. బీర్ల ధరలను 15శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళ వారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయి, దీనికోసం ఫైల్ పై సంతకం కూడ పెట్టింది. నిజానికి ధరల పెంపు విషయంలో ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచేదేలేదు అని పట్టుపట్టింది. కింగ్ ఫిషర్ బీర్ల విషయంలోనూ పెద్ద గొడవే జరిగింది. కానీ ప్రభుత్వం విచిత్రమైన లాజిక్ చెప్పుకుంది. పక్క రాష్ట్రాల్లో బీర్ల ధరలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి తెలంగాణ ప్రభు త్వం కూడా పెంచాలని నిర్ణయం తీసుకుని అమలు చేసింది. నిజానికి పక్క రాష్ట్రాల్లో ధరలు ఎక్కువగా ఉంటే అది తెలంగాణకే మంచి జరుగుతుంది. ఎందుకంటే ప్రజలు తెలంగాణకు వచ్చి బీర్లు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. దీంతో సేల్స్ పెరుగుతాయి. కానీ ప్రభుత్వం ఆవిధంగా ఆలోచించలేదు. వాళ్లు పెంచారు కాబట్టి మనం కూడా పెంచాలనుకుంది. మందుబాబుల జేబులకు మరిన్ని చిల్లులు పడతాయని అనుకోలేదు. ఇక బీర్




15శాతం పెరగడం అంటే మామూలు విషయం కాదనే చెప్పాలి. ఇది బేసిక్ ధరపై 15శాతం పెంపు. దీనికి అదనంగా దాదాపు రూ. 280 దాకా వ్యాట్, ఎక్సైజ్ టాక్స్ వంటి పన్నులు కూడా కలుస్తాయి. ఇప్పటి వరకు 150 రూపా యలు ఉన్న లైట్ బీర్ ఇక నుంచి 180 రూపాయలు అవుతుంది. రూ. 160 ఉన్న స్ట్రాంగ్ బీర్ ధర నేటి నుంచి రూ. 200 అవుతుంది. బీర్ ధరలు మాత్రమే కాదు త్వరలోనే వైన్, విస్కీ వీటి ధరలు కూడా పెంచాలనుకుం టోంది ప్రభుత్వం. బీర్ల ధర పెంచడం వల్ల ప్రభుత్వానికి రూ. 500కోట్ల నుంచి 700కోట్ల వరకు రెవెన్యూ పెరుగుతుంది మిగతా వాటి ధరలు కూడా పెంచితే ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.

# మంథనిలో దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

పెద్దపెల్లి జిల్లా మంథనిలో ఆందోళన చేశారు దళిత బంధు సాధన సమితి నేతలు. పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ అకౌంటులో సీజ్ చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంథని పాత పెట్రోల్ బంక్ వద్దగల రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి మంథని ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతామని, అన్నారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి నాయకులు మాట్లాడుతూ విడుదల విషయంలో ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,చొరవ చూపాలని కోరారు. ఇప్పటికే25నియోజకవర్గాలలోదళిత బంధునిధులుకలెక్టర్లఅకౌంట్స్ లో ములుగుతున్నాయనిఅన్నారు. కాంగ్రెస్ నేతలుదళితబంధునిధులవిషయంలో సహకరించిన పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని హెచ్చరిం చారు.



# ఉట్కూర్ మండల కేంద్రంలో రెండు బైకులు డీ నలుగురికి గాయాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలో రెండు బైకులు ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి ఈ ఈ సంఘటన నారాయణపేట జిల్లా ఉ ట్కూరులోని మోడల సమీపంలో జరిగింది స్థానిక వివరాలు ప్రకారం పెద్దాపూర్ల గ్రామానికి చెందిన రాజు అన్న అంజలయ్య వదిన నాగమ్మతో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కు కోసం ఉట్కూర్ కు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీ కొట్టింది ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి 108 లో వారిని ప్రభుత్వం దావాఖానాకు తరలించారు

# సిపిఐ కొండన్న కుటుంబానికి అండగా ప్రభుత్వం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 కమ్యూనిస్టులు నిస్వార్థంగా సమాజా హితం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జనం పక్షాన పోరాటాలు సాగిస్తారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు మక్తల్ పట్టణంలో మంగళవారం జరిగిన సిపిఐ నేత కొండన సంస్మరణ సభలో వారు మాట్లాడారు కొండన్న. కుటుంబానికి అన్నివేళలా అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కునం నేని సాంబశివరావు సిపిఐ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటారెడ్డి పలువురు వమాపక్ష నాయకులు పాల్గొన్నారు

# ఫోకస్ ఫోటోగ్రాఫర్స్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తాను



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్

మేడ్చల్ జిల్లా : మంగళవారం కమలానగర్ లయన్స్ క్లబ్ నందు నూతనంగా ఎన్నికైనటువంటి ఫోకస్ అసోసియేషన్ అధ్యక్షుడు గా సతీశ్, ప్రధానకార్యదర్శి గా నరేష్, కోశాధికారి గా శివనారాయన, ఉపాధ్యక్షుడు గా రాజు సహాయ కార్యదర్శి గా కన్న, ప్రమాణస్వీకారం చేశారు, ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణస్వీకారం చేసినటువంటి సతీశ్ మాట్లాడుతూ అసోసియేషన్ లో ఉన్నటువంటి సభ్యులందరి అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లోని సీనియర్ ఫోటోగ్రాఫర్స్ సంజీవ్, రమణ శ్రీ, ప్రకాష్, మదన్ కుమార్, మాధుసుధన్ రెడ్డి, రవికుమార్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, ఆర్ టి రమేష్,భానుచందర్, రాము గౌడ్, దశరథ్, హరి, రవి, సత్యం, మురళి, యాదిరెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, లోవేష్, యాకయ్య, గౌస్, రాజు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# మద్యం ధరల్లో మార్పుపై అసత్య ప్రచారం జరుగుతోంది.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

ధర రూ.15, రూ.20 పెరిగినట్లు అసత్య ప్రచారం జరుగుతోంది. పెరిగిన ధర రూ.10 రూపాయలే. బ్రాండ్, సైజ్ తో సంబంధం లేకుండా బాటిల్ పై రూ.10 మాత్రమే పెంపు. రూ.99 మద్యం బాటిల్, బీరు ధరలో ఎలాంటి మార్పు లేదు. ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించాం ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు అక్రమంగా రవాణా చేసిన అధిక ధరలకు విక్రయించిన తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలించిన నిలువ చేసిన పోలీసులకు ఫిర్యాదు చేయాలని లేదా డయల్ 100. కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు ఇసుక రీచ్ ల వద్ద భద్రత ఏర్పాటు చేస్తామని అన్నారు

# పరిశ్రమలో పని చేస్తూ మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం అందజేత

## -చెక్కులు అందించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి



బొల్లారం: ఫిబ్రవరి 11 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పరిశ్రమలో ఏళ్ల తరబడి పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి బొల్లారంలోని పలువురు నాయకులు యాజమాన్యంతో చర్చలు జరిపి నష్టపరిహారం అందించారు. గతనెలలో బొల్లారంలోని శ్రీ విలాస్ పరిశ్రమలో సుమారు ఇరవై ఏళ్ల నుండి పని చేస్తున్న హరినాథ్ రెడ్డి (54) ఆకస్మికంగా మరణించారు. ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళగా ఆయనను నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ ఆయన మరణించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని బొల్లారం నాయకులను ఆశ్రయించారు. బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు. పరిశ్రమ యాజమాన్యం వైద్య ఖర్చులతో సహా మొత్తం ఇరవై రెండు లక్షల రూపాయలు చెల్లించేందుకు అంగీకరించింది. సోమవారం సాయంత్రం పరిశ్రమ యాజమాన్యంతో కలిసి కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు మృతుని కుటుంబానికి చెక్కులను అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి లకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈరోజు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్


12.02.2025 బుధవారం. ఫీడర్ మెయింటెనెన్స్ సమ్మర్ యాక్షన్ ప్లాన్ కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేదు. ఈ క్రింది ఫీడర్లపై పి . ఎం.ఐ పనిచేస్తుంది

1) 11 కెవి రామాలయం ఫీడర్ రాంపల్లి సబ్‌స్టేషన్ నుండి మధ్యాహ్నం 3:00 నుండి 04:30 వరకు,


కప్పబడిన ప్రాంతాలు రాంపల్లి గ్రామం, ఓల్డ్ విలేజ్ రాంపిలీ, సాహితి హరా హరా హరా వెంచూట్, సుబ్‌హోమ్ ఎన్క్లేవ్, జై భవానికోలోనీ, సాయి బాబా నగర్ కాలనీ, లాక్ష్మి నగర్, వివిఎస్‌టి కాలనీ, అయప్పనగర్, రోజ్ గార్డెన్, నిల్గిర్ ఎన్క్లేవ్, సిరిక్ ఎన్క్లేవ్, సిరిక్లేవ్ లోటస్ కౌంటీ.

2) 11 కెవి ఆర్టిసి కాలనీ ఫీడర్ ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు రాంపిలీ సబ్‌స్టేషన్ నుండి

కవర్ చేసిన ప్రాంతాలు: శ్రీనివాస్ నగర్ కాలనీ, ఆర్టీసి కాలనీ, రికెల్ఫోర్డ్ స్కూల్, ఓబ్ కాలనీ, మధురా నగర్, టిపిఎస్ పుష్పా, ఎల్మోట్ కాలనీ, సిరిపురం కాలనీ, ప్రకృతి కాలనీ, పిసిఆర్ ఎన్‌క్లేవ్, ఎస్ఎల్ఎన్ఆర్ ఎన్క్లేవ్, కృష్ణ రెడ్డీ కాలనీ. ధన్యవాదాలు అభినందనలు. ఎస్ . మురళీకృష్ణ ఏ ఏ ఈ/ఓ.పి/కీసర ఎస్. ఈ/ఓ. పి/హెచ్ బి ఈ, డి.ఈ/ఓ పి/కె. ఎస్. ఆర్, ఏ డీ ఈ/ఓ. పి/కె . ఎస్ ఆర్ కు సమర్పించిన కాపీ



MADIGA RESERVATION PORATA SAMITHI (MRPS)
NATIONAL COMMITTEE
Manda Krishna Madiga
Founder - President



సామాజిక ఉద్యమ నమస్కారాలతో.
మంద కృష్ణ మాదిగ
MRPS వ్యవస్థాపక అధ్యక్షులు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో జరిగిన లోపాలను సవరించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి పలు సూచనలతో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అందజేసిన శ్రీ మంద కృష్ణ మాదిగ గారు..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి –(MRPS) డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్

# పోర్టు వెనక్కిచ్చేసినా కేసులు కేసులే!

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్



ఫిబ్రవరి 11 కాకినాడ పోర్టును కబ్జా చేసి మళ్లీ తిరిగి ఇచ్చేశారన్న ప్రచారం జరుగుతోంది. అయితే కేసులు మాత్రం అంత తేలికగా వదిలి పెట్టే అవకాశాలు లేవు. కేసును కొనసాగించేందుకే సీఐడీ నిర్ణయించుకుంది. వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సీఐడీ చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. వాటాలను అరబిందో రియాలిటీ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ చేయించేందుకు బెదిరింపులకు పాల్పడింది విక్రాంత్ రెడ్డేనని సీఐడీ హైకోర్టుకు తెలిపింది. 2020లో కాకినాడ సీ పోర్టుతో పాటు కాకినాడ సెజ్‌కు సంబంధించిన వాటాలపై హక్కులను వదులుకోవాలని పోర్ట్ ప్రమోటర్ కేర్ రావును తన ఇంటికి పిలిచి మరీ విక్రాంత్ బెదిరించారని సీఐడీ హైకోర్టుకు తెలిపింది. కాకినాడ సీ పోర్టుకు రూ. 3,666 కోట్లు, కాకినాడ సెజ్‌కు కూడా నష్టం చేకూర్చేలా చేశారని సీఐడీ స్పష్టంచేసింది. అంతే కాదు ఎడిటింగ్ సంస్థతో కుమ్మక్కు అయి తప్పుడు నివేదికలు రెడీ చేయించడం.. వాటితో నోటీసులు ఇప్పించడం లాంటివన్నీ ఆయన కనుసన్నల్లోనే జరిగాయన్నారు. ఈ వ్యవహారంలో పోర్టును తిరిగి కేవీరావు ఔరో రియాలిటీ ఇచ్చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే కేసును మాత్రం సీఐడీ వదిలి పెట్టే అవకాశం లేదు. ఇందులో ఇన్వాల్వ్ అయిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. చాలా మంది ముందస్తు బెయిల్స్ కోసం ప్రయత్నిస్తున్నారు. న్యాయపరమైన అవకాశాలు ముగించిన తర్వాతనే పోలీసులు చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 12 లక్షలు ఆదాయం వచ్చిన వారికి ఆదాయం పని మినహాయింపు పట్ల హర్షం వ్యక్తమౌతుంది

## హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11



భారత దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న ఆదాయపు పన్ను 12 లక్షల ఆదాయం వరకు మినహాయింపు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా ఆనందం హర్షం వ్యక్తమవుతోంది అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంత వరకు భారత దేశం చరిత్రలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఏ ప్రధాన మంత్రి తీసుకోలేని సాహసోపేత నిర్ణయం నరేంద్ర మోడీ తీసుకున్నారని దేశ ప్రజలకు శుభ వార్త తెలిపారని బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంతవరకు ఉద్యోగస్తులు కు వచ్చే జీతం. ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ జరిగి తీవ్రంగా నష్టపోయి తీవ్ర మనో వాదనకు ఆదాయ పన్ను చెల్లింపు దారులు గురి అయ్యారని ,నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి కుటుంబ పోషణకు తగిన సొమ్ము జీతం డబ్బులు సరిపోక మధ్య తరగతి కుటుంబ సభ్యులు వారి పిల్లలకు ఎడ్యుకేషన్ , మెడికల్ , ఫీజులు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలకు ముఖాలలో చిరు నవ్వులు చిందిస్తున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈటెల రాజేందర్ ధర్మపురి అరవింద్ రఘునందన్ రావు డీకే అరుణ జి.నగేష్ ల సమిష్టి కృషికి ప్రజలు ముక్త కంఠంతో హర్షం వ్యక్తం చేశారు అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# బోడుప్పల్ లోని శ్రీ బ్రిలియంట్ టెక్నో హై స్కూల్ లో ప్రిన్సిపల్ అరాచకం



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : మేడిపల్లి పీఎస్ పరిధి బోడుప్పల్ లోని శ్రీ బ్రిలియంట్ టెక్నో హై స్కూల్ లో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. స్కూల్లో విద్యార్థులపై ప్రిన్సిపల్ రవీందర్ రావు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. విద్యార్థులను ప్రిన్సిపల్ రూమ్ కి పిలుచుకొని ప్రయివేటు పార్ట్స్ ను టచ్ చేస్తూ గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్నాడని విద్యార్థులు ఆరోపించారు. దీంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు స్కూల్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపల్ క్యాబిన్లో విద్యార్థులపై వికృత చేష్టలు చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు కావడంతో వీడియో వైరల్ గా మారింది. ప్రిన్సిపల్ ను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.


# భారత్ బయోటెక్ మరో ఘనత




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా పాడి పశువుల చర్మ సంరక్షణకు రూపొందించిన లంపీస్కిన్ డిసీజ్కి భారత్ బయోటెక్ వ్యాక్సిన్ కనిపెట్టింది. కర్ణాటక రాష్ట్రంలోని మల్లూరులో లంపీస్కిన్ డిసీజ్ నివారణకు రూపొందించిన దివా మార్కర్ వ్యాక్సిన్ కు సోమవారం సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్(సి డి ఎస్ సి ఓ) ఆమోదం లభించింది. ఇది ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన మొట్టమొదటి వ్యాక్సిన్ అని భారత్ బయోటెక్ పేర్కొంది.

# ట్రంప్ ఉత్తర్వులపై శరణార్థి సంస్థల దావా




నివాస్ న్యూస్ ప్రతినిధి

సీటెల్ : శరణార్థులకు సాయాన్ని నిలిపివేస్తూ ట్రంప్ ఇచ్చిన ఉత్తర్వులపై పలు శరణార్థుల సహాయ సంస్థలు కోర్టులో దావా వేశాయి. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు చట్ట విరుద్ధమని ప్రకటించాలని సీటెల్‌లోని అమెరికా డిస్ట్రిక్ట్ కోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యం పేర్కొంది. ఈ ఉత్తర్వులను నిలిపివేయాలని, శరణార్థులకు అందించే సాయాన్ని పునరుద్ధరించాలని కోర్టును కోరింది. కాంగ్రెస్ అనుమతి లేకుండా ట్రంప్ ఉత్తర్వులను జారీ చేయలేరని అంతర్జాతీయ శరణార్థుల సహాయ ప్రాజెక్ట్ న్యాయవాది మెలిస్సా కినీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. "శరణార్థులను రక్షించడంలో అమెరికా నైతిక మరియు చట్టపరమైన బాధ్యతను కలిగి ఉంది. ఈ చట్టవిరుద్ధమైన ఉత్తర్వులు ఎక్కువకాలం కొనసాగితే పరిణామాలు మరింత భయంకరంగా ఉంటాయి" అని ఆ ప్రకటన పేర్కొంది. అంతర్జాతీయ శరణార్థుల సహాయ ప్రాజెక్టులో భాగమైన చర్చ్ వరల్డ్ సర్వీస్, యూదు శరణార్థుల పునరావాస సంస్థ హెచ్ఐఎస్, లూథరన్ కమ్యూనిటీ సర్వీసెస్ నార్త్ వెస్ట్ మరియు శరణార్థులతో పాటు వ్యక్తులు ఈ పిటిషన్‌ను దాఖలు చేశాయి. అమెరికా, విదేశాలలో ఉన్న శరణార్థులకు క్లిష్టమైన సేవలను అందించే ఈ సంస్థలు ట్రంప్ ఆదేశంతో తీవ్రంగా నిరోధించబడ్డాయని పిటిషన్ పేర్కొంది. అమెరికా వచ్చే శరణార్థులపై ఇది ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపిందని తెలిపింది.

# 12 లక్షలు ఆదాయం వచ్చిన వారికి ఆదాయం పని మినహాయింపు పట్ల హర్షం వ్యక్తమౌతుంది

## హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11



భారత దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న ఆదాయపు పన్ను 12 లక్షల ఆదాయం వరకు మినహాయింపు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా ఆనందం హర్షం వ్యక్తమవుతోంది అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంత వరకు భారత దేశం చరిత్రలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఏ ప్రధాన మంత్రి తీసుకోలేని సాహసోపేత నిర్ణయం నరేంద్ర మోడీ తీసుకున్నారని దేశ ప్రజలకు శుభ వార్త తెలిపారని బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంతవరకు ఉద్యోగస్తులు కు వచ్చే జీతం. ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ జరిగి తీవ్రంగా నష్టపోయి తీవ్ర మనో వాదనకు ఆదాయ పన్ను చెల్లింపు దారులు గురి అయ్యారని ,నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి కుటుంబ పోషణకు తగిన సొమ్ము జీతం డబ్బులు సరిపోక మధ్య తరగతి కుటుంబ సభ్యులు వారి పిల్లలకు ఎడ్యుకేషన్ , మెడికల్ , ఫీజులు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలకు ముఖాలలో చిరు నవ్వులు చిందిస్తున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈటెల రాజేందర్ ధర్మపురి అరవింద్ రఘునందన్ రావు డీకే అరుణ జి.నగేష్ ల సమిష్టి కృషికి ప్రజలు ముక్త కంఠంతో హర్షం వ్యక్తం చేశారు అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# నేడు హన్మకొండ జిల్లాకు రాహుల్ గాంధీ రాక!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 11

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు హన్మకొండ కు రానున్నారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రాహుల్ గాంధీ, చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో హనుమకొండకు సాయం త్రం 5.30 గంటలకు చేరుకోనున్నారు. ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ శ్రేణులు హెలిపాడ్ సిద్ధం చేస్తున్నారు. సాయంత్రం 6.15కి సుప్రభ హోటల్‌లో కొంతసేపు విశ్రాంతి తీసుకోనున్న రాహుల్ గాంధీ.. అనంతరం ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. హనుమకొండ పర్యటన అనంతరం రాహుల్ గాంధీ రాత్రి 7.30కు కాజీపేట నుండి రైలులో తమిళనా డు వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు రాహుల్ గాంధీని కలిసేందుకు మధ్యాహ్నం హన్మకొండ కు చేరుకోనున్నారు. రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యేలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : నియోజకవర్గ కేంద్రం అయిన అశ్వారావుపేట లో తాజా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పర్యటించారు. జారే ముందుగా నిర్మాణంలో ఉన్న సెంట్రల్ లైటింగ్,డ్రైనేజీ పనులను పరిశీలించి,వివాదాస్పదం అయిన మసీద్ ఆవరణ దుకాణం దారులు విషయం ఆ సామాజిక వర్గం నాయకులతో చర్చించారు.అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మడకం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుక,తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.తోకల సురేష్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అద్యక్షుడు తుమ్మ రాంబాబు,జూపల్లి ప్రమోద్,నండ్రు రమేష్,కానూరి మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు. మెచ్చా నాగేశ్వరరావు ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారి మడకం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం ఇటీవలే జరగగా వారి

నివాసానికి వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించారు. శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సీనియర్ విలేకరి రిపోర్టర్ తోకల హరీష్ సోదరుడు తోకల సురేష్ గా కుమార్తె వాసవి నూతన వస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. వెలుగు రిపోర్టర్ నాగబాబు కుమారుడు కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దిశ విలేకరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్,నాయకులు మందపాటి రాజ్ మోహన్ రెడ్డి,టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ,జుజ్జూరపు శ్రీరామ మూర్తి,తాళం సూరి, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

## కూటమి నేతలకు రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గంట్ల.

విశాఖపట్నం, నివాస్ న్యూస్



ఫిబ్రవరి 12 రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు తగు ప్రాధాన్యం కల్పించే విధంగా నిధులు కేటాయించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఏపీ ఎన్జీవో హెూం లో మంగళవారం నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమము ముగింపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు,ఇల్లు కేటాయించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే ఇందుకు సంబంధించి హామీలు ఇవ్వడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు సంబంధించిన అంశాలు పై పొందు పరిచిందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు అందజేశామన్నారు.కాబట్టి జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీను బాబు కోరారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షులు పి నారాయణ,కార్యదర్శి జి శ్రీనివాసరావులు మాట్లాడుతూ గత నెల 20 నుంచి నేటి వరకు సుమారు 600 మంది వర్కింగ్ జర్నలిస్టులు తమ యూనియన్ లో సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాల పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయనున్నట్లు వీరు వివరించారు. రాష్ట్ర కార్యవర్గం ద్వారా లేబర్ ఆఫీస్, ఇతర విభాగాలకు యూనియన్ సభ్యులు జాబితా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరం రవికుమార్, బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కె. మదన్, ఉపాధ్యక్షులు పి. నగేష్ బాబు, కార్య వర్గ సభ్యులు బొబ్బర ప్రసాద్,గోపినాథ్ తో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# ఫార్మా రద్దని.. మళ్లీ భూసేకరణనా

నివాస్ న్యూస్ ప్రతినిధి

రంగారెడ్డి :"ఫార్మాకు మాభూమి ఎలాంటి సంబంధం లేదు. నిషేధిత జాబితా నుండి మా భూములు తొలగించాలి. 2500 ఎకరాలు సాగు యోగ్యమైన భూములే. మా అంగీకారం లేకుండా.. మా భూములను తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేదు. ఇప్పటికే తీసుకున్న 20ఎకరాల ఫార్మా భూములకు మాకు ఎలాంటి సంబంధం లేదు. మా భూముల జోలికి మాత్రం రావద్దు".

వెంకట్ రెడ్డి, నానక్ నగర్ మాజీ సర్పంచ్

"గత ఎన్నికలకు ముందు ఫార్మసిటీని రద్దు చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఫార్మా కు ఇచ్చిన రైతులు మినహా కొత్త రైతులు భూములు ఇవ్వద్దన్నారు. వారే అధికారుల్లోకి వచ్చారు. ఫార్మా భూములు రద్దు చేయకపోగా.. మళ్ళీ అదనంగా 2500 ఎకరాలు భూములు తీసుకుంటున్నారు. ఇదెక్కడి న్యాయం%ూ% మాకున్న భూములు వందల ఎకరాలు లేవు. కేవలం ఎకరా, రెండు ఎకరాలు, మూడు ఎకరాలకు మించిన రైతులు లేవు. ఈ నాలుగు గ్రామాల రైతుల భూముల జోలికి రావద్దు".

కవుల సరస్వతి,

ఫార్మాసీటి వ్యతిరేక పోరాట సమన్వయకర్త

ఇది రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నక్కర్త మేడిపల్లి, కుర్మిద్ధ, నానక్ నగర్, తాడిపర్తి గ్రామాల రైతుల వేడుకోలు. ఫార్మా కోసం పైన పేర్కొన్న నాలుగు గ్రామాల్లో ప్రభుత్వం మరో 2500 ఎకరాల భూసేకరణకు రైతులకు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో రైతులు ఆందోళనకు పూనుకున్నారు. గత రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. మా భూముల జోలికి రావద్దని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు జోక్యం చేసుకుని రైతులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడించే ప్రయత్నం చేస్తానని రైతులు శాతించాలని సూచించారు. ఏసీపీ హామీ మేరకు ఆ నాలుగు గ్రామాలకు చెందిన రైతులతో ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయం ఆవరణలో మంగళవారం మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళనకు గల కారణాలను ఒక్కొక్క రైతు నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కందుకూరు, మహేశ్వరం, యాచారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 20వేల ఎకరాల భూములను ఫార్మా కోసం సేకరించిందని రైతులు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఆ భూములకు మాకు ఎలాంటి సంబంధం లేదని.. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పాత్రలో ఉన్న నాయకులు తమ గ్రామాలను సందర్శించి సందర్భంగా ఫార్మకు వ్యతిరేకంగా నిలిచారని చెప్పారు. ఫార్మా కు తీసుకున్న 20వేల ఎకరాల మినహా సెంటు భూమి కూడా ప్రభుత్వానికి ఇవ్వవద్దని ఆ సందర్భంగా తమకు భరోసా ఇచ్చారని రైతులు డీసీపీ దృష్టికి తెచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఫార్మాను రద్దు చేయడంతో పాటు ఆ భూముల్లో తిరిగి రైతులకు ఇస్తామని వాగ్దానం చేశారని చెప్పారు. అనుకున్నట్టే ప్రభుత్వ మారింది.. నాడు రైతుల పక్షాన వాగ్దానం చేసిన నాయకులే అధికారంలో ఉన్నారు. 20వేల ఎకరాల ఫార్మా సిటీని రద్దు చేయకపోగా.. ఆ భూమిలు రైతులకు తిరిగి ఇవ్వకపోగా.. నానక్ నగర్, మేడిపల్లి నకర్త, కుర్మిద్ధ, తాడిపర్తి గ్రామాలకు చెందిన మరో 2,500



ఎకరాల భూములను మళ్లీ సేకరిస్తుందని రైతుల డీసీపీ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా తమకు నోటీసులు జారీ చేశారని గుర్తు చేశారు. భూముల సర్వేలు చేస్తున్నారని వివరించారు. తమ భూములను ఆన్లైన్ రికార్డుల నుంచి తొలగించారని ఆందోళన వెలిబుచ్చారు. రైతుబంధు రాకుండా చేశారన్నారు. భూముల క్రయవిక్రయాలు జరపకుండా.. మొటేషన్ కాకుండా బ్యాన్ చేశారని ఆందోళన వెలిబుచ్చారు. పంట రుణం కూడా రాకుండా చేశారని వివరించారు. తాము ఎలా బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు. "నా బిడ్డ పెండ్లికి కట్నం ఇవ్వాలి. భూమి అమ్ముడు పోతే నా బిడ్డకు కట్నం ఇస్తానని పెళ్లి సందర్భంగా మాటిచ్చిన. ఆతింటి వారు వేధింపులు ఎక్కువయ్యాయి. భూమి అమ్ముడు పోవడం లేదు. కట్నం ఇచ్చే పరిస్థితి లేదు. వారి వేధింపుల వల్ల నా బిడ్డ ఆత్మహత్య చేసుకుంది. నేను ఎవరికీ చెప్పుకోవాలి ఆ బిడ్డకు చిన్న కూతురు ఉంది. ఆ కూతుర్ని నేనే పోషించుకుంటున్న. ప్రభుత్వం తమ భూములు అమ్ముకోనివ్వకపోవడం వల్ల కట్నం ఇచ్చుకోలేక పోయిన. నేను దురదృష్టవంతుణ్ణి. నా బిడ్డను కోల్పోయిన" అంటూ కుర్మిద్ధ తండాకు చెందిన లాలు నాయక్ అనే రైతు డీసీపీ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం 20,000 ఎకరాలు ఫార్మాసిటీ తీసుకోగా.. అందులో 12 వేల ఎకరాలు అసైన్మెంట్ ల్యాండ్, 8000 ఎకరాలు పట్టా ల్యాండ్ తీసుకుంది. ఆ సందర్భంగా రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది. 2016 భూసేకరణ చట్టప్రకారం పరిహారం ఇస్తామంటుంది. ఆ సందర్భంగా ఫార్మా రైతులు వ్యతిరేకించారని తెలిపారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. వారి విన్నపాలను ప్రభుత్వం పట్టించుకోలేదు. మళ్ళీ కుర్మిద్ధ, నక్కర్థ మేడిపల్లి, నానక్ నగర్, తడిపర్తి గ్రామాల్లో 2500 ఎకరాల భూములను తీసుకునేందుకు నోటీసులు ఇస్తుంది. అదే విధంగా నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వ తమ భూములను సర్వే చేయిస్తుంది. ఈ సర్వేలను అడ్డుకుంటున్నామని రైతులు డీసీపీతో తెలిపారు. 2500 ఎకరాలో 1200 ఎకరాలు టీఎస్ ఐఐసీ పేరుతో ఉండగా.. మరో 1000 ఎకరాలు రైతుల పేరుతో ఉంది. ఈ భూములనే నిషేధిత జాబితాలో పెట్టారు. వీటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని వేడుకున్నారు.

ప్రతి రైతు అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా : మహేష్ డీసీపీ సునీతా రెడ్డి రైతుల తమ భూములు కోల్పోతున్న తరుణంలో ఆందోళన వ్యక్తం చేయడం సహజమని, ఆందోళన శాంతియుతంగా చేసుకోవాలని మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి తెలిపారు.

# శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారు 14 వ వార్షికోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి



గాజువాకనివాస్ న్యూస్ ఫిబ్రవరి 11 మహావిశాఖ నగరపాలక సంస్థ 74 వ వార్డు దయాల్ నగర్ క్వారీ రోడ్డులో వెలసిన శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి 14 వ వార్షికోత్సవ పోస్టర్ ను వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిప్పల వంశీ రెడ్డి మాట్లాడుతూ శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి 14వ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం తెల్లవారుజామున అమ్మవారికి ఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఏట ఈ ఘటాభిషేకంలో వేలాదిమంది భక్తుల పాల్గొని వారి స్వహస్తాలతో అమ్మవారికి నీరుతో అభిషేకం చేస్తారని తెలియజేశారు. అమ్మవారి ఘటాభిషేకం అనంతరం ఆలయ వార్షికోత్సవంలో భాగంగా అదేవిధంగా కొత్త అమావాస్య పనులను ప్రారంభిస్తారని తెలిపారు. అమ్మవారు ఆశీస్సులు ఈ వార్డు ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అందిబోయిన తాతరావు, ఉపాధ్యక్షుడు ఆదారి రమణ, కోశాధికారి వైబి నాయుడు, సంయుక్త కార్యదర్శి బొమ్మల అప్పలరాజు, ఊరుకోటి అచ్చు బాబు, పందుల వెంకట మహాలక్ష్మి నాయుడు, అందిబోయిన లక్ష్మి, అంటి బోయిన ఆదిలక్ష్మి, మున్ని, చిన్ని, శ్రీను, మండల గోవింద, దూబ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం

నివాస్ న్యూస్ ప్రతినిధి కరీంనగర్ : పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ ఓటమికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని, ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డి సోమవారం కరీంనగర్‌లో భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ వేశారు. ఆయన వెంట పీసీసీ అధ్యక్షులు సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు ఆదిశ్రీనివాస్, లక్ష్మణ్‌కుమార్ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు వెంట వచ్చారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజరు రూపాయి కూడా తీసుకురాలేదని ఆరోపిం చారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలన్నారు.

## శేరి లింగంపల్లి జోన్ లో బల్దియా కమిషనర్ పర్యటన



శేరిలింగంపల్లి (ఫిబ్రవరి 11)నివాస్ న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి జోన్ పరిధిలో బల్దియా కమీషనర్ ఇలంబర్తి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ,ట్రాఫిక్ సి పి జోయస్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహా ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటి జంక్షన్ ,గచ్చిబౌలి జంక్షన్ ,రాడిసన్ జంక్షన్ ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి సుందరీ కరణ పనులను కమిషనర్ పరిశీలించారు .ఐఐటి జంక్షన్ వద్ద హెచ్ సి టి పథకంలో కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ళ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్ కు వివరించారు .ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ళ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు .పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధిపరిచి వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగని రీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు .ఐఐటి జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్ ,అండర్ పాస్ నిర్మాణములకై ఆస్తుల సేకరణ ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు కమిషనర్ దృష్టికి



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి11:తాడేపల్లి పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ లో ఎం.కృష్ణ తేజ పంచాయతీరాజ్ కమిషనర్ ని పంచాయతీ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది సమస్యల గురించి పూర్తిగా విన్నవించడం జరిగినదని ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ కృష్ణ తేజ స్పందిస్తూ మీ సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.పంచాయతీరాజ్ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని సంప్రదించి, నోటు ద్వారా మన ఇబ్బందుల్ని పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కి తెలియజేసి తెలంగాణలో చేసిన విధంగా ఆ జీవోలను ఆర్జీవోలను పరిశీలించి మీకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నవని తప్పకుండా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా న్యాయం చేయడం జరుగుతుందని తెలిపినారు. బొంతు శ్రీ పణి, దాకే జార్జి ,పెద్దిరాజు శ్యామలరావు ,జి సత్యనారాయణ కమిషనర్ ను కలిశారు.

## అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులను తొలగించాలి: ప్రిన్సిపల్ డాక్టర్ సునీత



నందికొట్కూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలంలో ఆక్రమంగా ఏర్పాటు చేసిన షాపులను తొలగించాలని కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ఆర్సునీత షాప్యజమానులకు హెచ్చరించారు. మంగళవారం అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులతో షాప్ యజమానుల దగ్గరికి వెళ్లి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల స్థలంలో ప్రైవేటు వ్యక్తులు షాపులను ఏర్పాటు చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి అనుమతులు తీసుకుని షాపులను ఏర్పాటు చేశారని వారిని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ కళాశాల 43 సెంట్ల స్థలంలో చెరుకు రసం షాపు, పంచర్ షాపు లని తొలగించాలని యజమానులకు హెచ్చరించారు. రెండు రోజుల వ్యవధిలో స్వచ్ఛందంగా తొలగించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పరిమళాదేవి డాక్టర్ రఘుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఖాజా హుస్సేన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలపై ఈ నెల 17 న ఆందోళనలు



నంద్యాల.నివాస్ న్యూస్ ప్రతినిధి అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఈ నెల 17వ తేదీన ఆందోళనలు చేపడుతున్నట్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వి. యేసురత్నం, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. నిర్మల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, నంద్యాల ప్రాజెక్టు నాయకురాళ్లు సునీత, నాగరాణి, సరస్వతి లు తెలిపారు. మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రం లోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా సూపరింటెండెంట్ శమంతక మణి ని కలిసిన ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పేర్లు పెట్టి అంగన్వాడి వర్కర్స్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019వ సంవత్సరం నుండి నేటికీ ప్రభుత్వాలు అంగన్వాడి వర్కర్స్ కు వేతనాలు పెంచలేదు. అంగన్వాడీలు వేతనాల పెంపుదల కోసం ఇతర సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారని సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు జూలైలో వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని గత ప్రభుత్వం లో మంత్రుల మినిట్స్ కమిటీ ఇచ్చారన్నారు. కానీ నేటి వరకు సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసమై ఫిబ్రవరి నెల 17వ తారీఖున రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ ల సమస్యల్ని పరిష్కరించాలని వారు కోరారు.

## చెత్త సేకరణపై అవగాహన



నరసాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడంపై ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్య తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాల్లో మంగళవారం చెత్త సేకరణపై శానిటేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. నరసాపురాన్ని క్లీన్ పట్టణంగా రూపొందించే విధంగా ప్రతి పౌరుడూ శానిటేషన్ సిబ్బందికి సహకరించాలన్నారు. రోడ్డుపైనా, డ్రెయిన్లలో చెత్త వేయకుండా డస్ట్‌బిన్లలో తడి, పొడి చెత్త వేరువేరుగా వేసి ఇవ్వాలన్నారు. శానిటేషన్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు. ప్రజలందరికీ 3 డస్ట్ బిన్లపై అవగాహన కల్పించాలని, మెప్మా, శానిటరీ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాత్రుడు, మెప్మా ప్రసాద్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు



నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పిఎంఎంఎస్ఎ) పథకంలో భాగంగా మంగళవారం పలు మండలాల్లోని పిహెచ్‌సిల్లో గర్భిణులకు, బాలింతలకు వైద పరీక్షలు నిర్వహించారు. అనంతంర వారికి తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర అంశాలను వివరించారు. మాతత్వ, శిశు మరణాల నివారణకు, చిన్నారుల మెరుగైన ఆరోగ్య సంరక్షణను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంఎంఎస్ఎ దోహదపడుతుందని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సి వైద్యాధికారులు డి,సువర్చలాదేవి, డి.సాయి కిషోర్ అన్నారు. పిఎంఎంఎస్ఎ పథకంలో భాగంగా ఆయా పిహెచ్‌సిలలో నిర్వహించిన పిఎంఎంఎస్ఎ శిబిరంలో సుమారు 113 మంది బాలింతలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. సమావేశంలో బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సేవలను, తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది వివరించారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోకుష్టు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు.డిపిఎంఒ కె.వెంక టేశ్వరరావు నేతృత్వంలో వైద్యారోగ్య సిబ్బంది కుష్టు వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను అందించి ఉచితంగా మందులను అందజేశారు. కుష్టువ్యాధి నివారణకు అధునాతనమైన ఎంవైటి చికిత్స అందుబాటులోకి వచ్చినందున రోగులు అధైర్య పడవద్దని వైద్యాదికారులు సువర్చలాదేవి, సాయి కిషోర్ సూచించారు. ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఎవివి.రాజా, బి.సూర్య నారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి,ఉమ, ఆర్.బాలామణి పాల్గొన్నారు. కపిలేశ్వరపురం: అంగర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ పి.రత్నకుమారి 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజే శారు. అనంతరం గర్భిణులు తీసు కోవలసిన జాగ్రత్తలు , పౌష్టికాహారం, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను డాక్టర్ రత్నకుమారి, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ జె.బంగారు పాప, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, ఎంఎల్ హెచ్‌పి కె.రమా దేవి, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం.

### యువ నాయకులు బండారు సంజీవ్.





ఆత్రేయపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 11. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మన యువనాయకులు బండారు సంజీవ్ పాల్గొనడం జరిగింది. పేరాబత్తుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన కోరారు.

## షేర్ ట్రేడింగ్ పేరుతో మోసాలకు పాల్పడ్డ మహమ్మద్ సుభాని పై సి బి సి ఐ డి ఎంక్వయిరీ వేయాలి...

### జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం డిమాండ్...




కావలి, నివాస్ న్యూస్ ప్రతినిధి షేర్ ట్రేడింగ్ పేరుతో కావలిలో ప్రజలు ,వ్యాపారస్తులు, పోలీసులు వద్ద నుంచి సుమారు 100 కోట్ల రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేసిన మహమ్మద్ సుభాని పై సిబిసిఐడి ఎంక్వయిరీ వేసి నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం డిమాండ్ చేశారు. పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు మంగళవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ షేర్ ట్రేడింగ్ పేరుతో పట్టణంలోని ముసునూరు గిరిజన కాలనీలో ఒక సమస్థను నెలకొల్పి అనేకమంది ఏజెంట్ల ద్వారా ప్రజల వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేసిన మహమ్మద్ సుభాని పై పోలీస్ అధికారులు ,ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ప్రజలు కూడా అత్యాసకు పోవడం దురదృష్టకరమని గతంలో అగ్రిగోల్డ్ ,అక్షయ గోల్డ్ ,పెరల్స్ వంటి ఎన్నో కంపెనీలు ఇలానే ప్రజల నుంచి డబ్బులు కట్టించుకుని బోర్డులు తిప్పేసిన పరిస్థితి చూస్తున్నా మరల ఇటువంటి మోసగాళ్ల మాయలో పడి డబ్బులు పోగొట్టుకోవడం విచారకరమన్నారు. అలానే ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ కూడా కొందరు అధికారులు, కానిస్టేబుల్స్ ఇటువంటి దగా షేర్ ట్రేడింగ్ మార్కెట్లలో ఏజెంట్లుగా చేరి డబ్బులు ప్రజల నుంచి వసూలు చేసి పెట్టుబడులు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇలాంటి మహమ్మద్ సుభానిలు మరికొందరు కూడా కావలిలో ఇదే తంతు నిర్వహిస్తున్నారని వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు . షేర్ ట్రేడింగ్ లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వ్యక్తులు మాకు ఫోను చేసి 50 లక్షలు కట్టామని 30 లక్షల కట్టి మెసపోయామని మాకు న్యాయం చేయాలని కోరుతుంటే ఆశ్చర్యానికి లోనయ్యమని తెలిపారు.ఈ షేర్ ట్రేడింగ్ లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులకు భారతీయ జనతా పార్టీ అండగా నిలబడుతుందని జరిగిన విషయాన్ని కూడా భారతీయ జనతా పార్టీ పెద్దలకు , ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడు మంద కిరణ్ కుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు సుందర శెట్టి సుజి, కోడూరు మురళీకృష్ణ, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు తూమాటి తిరుపతి స్వామి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి దేవండ్ల రాకేష్, మణిదీప్ , నరసింహ తేజ,ఉప్పల ఎల్లయ్య ,మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు



కపిలేశ్వరపురం:.నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పిఎంఎంఎస్ఎ) పథకంలో భాగంగా మంగళవారం పలు మండలాల్లోని పిహెచ్‌సిల్లో గర్భిణులకు, బాలింతలకు వైద పరీక్షలు నిర్వహించారు. అనంతంర వారికి తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర అంశాలను వివరించారు. అంగర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ పి.రత్నకుమారి 25 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజే శారు. అనంతరం గర్భిణులు తీసు కోవలసిన జాగ్రత్తలు , పౌష్టికాహారం, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను డాక్టర్ రత్న కుమారి, ఎంపిహె చ్ఇఒ జె.మల్లి కార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామా రావు, వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ జె.బంగారు పాప, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, ఎంఎల్ హెచ్‌పి కె.రమా దేవి, ల్యాబ్ టెక్నీషియన్ఆలీ,ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. ఆలమూరు: మాతత్వ, శిశు మరణాల నివారణకు, చిన్నారుల మెరుగైన ఆరోగ్య సంరక్షణను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంఎంఎస్ఎ దోహదపడుతుందని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సి వైద్యాధికారులు డి,సువర్చలాదేవి, డి.సాయి కిషోర్ అన్నారు. పిఎంఎంఎస్ఎ పథకంలో భాగంగా ఆయా పిహెచ్‌సిలలో నిర్వహించిన పిఎంఎంఎస్ఎ శిబిరంలో సుమారు 113 మంది బాలింతలు, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. సమావేశంలో బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సేవలను, తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది వివరించారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోకుష్టు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు.డిపిఎంఒ కె.వెంక టేశ్వరరావు నేతృత్వంలో వైద్యారోగ్య సిబ్బంది కుష్టు వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను అందించి ఉచితంగా మందులను అందజేశారు. కుష్టువ్యాధి నివారణకు అధునాతనమైన ఎంవైటి చికిత్స ఆందుబాటులోకి వచ్చినందున రోగులు అధైర్య పడవద్దని వైద్యాదికారులు సువర్చలాదేవి, సాయి కిషోర్ సూచించారు. ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఎవివి.రాజా, బి.సూర్య నారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి,ఉమ, ఆర్.బాలామణి పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ మిల్క్ యూనియన్ వజ్రోత్సవాలు



మోపిదేవి (కృష్ణా) నివాస్ న్యూస్ ప్రతినిధి పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే కృష్ణ మిల్క్ యూనియన్ లక్ష్యమని రావివారిపాలెం పాలకేంద్రం అధ్యక్షులు రావి లక్ష్మణరావు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని రావివారిపాలెం పాల కేంద్రం వద్ద కృష్ణ మిల్క్ యూనియన్ 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు పాలకేంద్రం అధ్యక్షులు రావి లక్ష్మణరావు ఆధ్వర్యంలో పాలకేంద్రం పూర్వపు అధ్యక్షులుగా పనిచేసిన వారిని ఘనంగా సత్కరించారు. పూర్వపు అధ్యక్షులు రావి వెంకటేశ్వరరావు చే కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకేంద్రం ప్రెసిడెంట్ గా పనిచేసిన రావి వెంకటేశ్వరరావు (మైనర్) రావి రామనాథం బాబు, బండి రామకృష్ణ గవిని శివరామకఅష్ణ నీ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. 17 సంవత్సరాలు పాలకేంద్రం అధ్యక్షులుగా పని చేసిన రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మేము అధ్యక్షులుగా ఉన్నప్పుడు పాలకేంద్రం చిన్న పూరిపాక లో ఉండేదని ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిధులు తీసుకొచ్చి అందరి సహకారంతో రెండు అంతస్తులుగా పాల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పాల కేంద్రం అభివృద్ధిలో గ్రామస్తులందరూ సహకరించటం అభినందనీయమని వారు తెలిపారు. తదనంతరం ఎక్కువ పాలు పోసే రైతులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# కేరళతోపాటు దక్షిణాదిని విస్మరించారు



న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యులు కేంద్ర బడ్జెట్ దేశంలోని సామాన్యులకు, రైతులకు హాని కలిగిస్తోందని విమర్శించారు. ఉభయ సభల్లో బడ్జెట్ చర్చ సందర్భంగా బీహార్, ఇతర రాష్ట్రాలకు ప్రోత్సాహం ఇచ్చినప్పటికీ, కేరళతో సహా దక్షిణ భారత రాష్ట్రాలను విస్మరించారని విమర్శలు వచ్చాయి. రాజ్యసభలో జరిగిన చర్చలో సిపిఎం ఎంపి వి శివదాసన్ మాట్లాడుతూ.. వయనాడ్ ఇప్పటికీ కేరళకు కన్నీటి ధారగా మిగిలిపోయిందని, బడ్జెట్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేస్తూనే ఉందని అన్నారు. వయనాడ్ భారత గణతంత్రంలో భాగం కాదన్నట్టుగా కేంద్ర ప్రభుత్వం వైఖరి ఉందని విమర్శించారు. గ్రామీణ భారతదేశం నిర్లక్ష్యం చేయబడిందని అన్నారు. ప్రకటించిన ప్రాజెక్టుల్లో దేనికీ నిధులు కేటాయించలేదని, ఉపాధి హామీ పథకంలో ఎలాంటి పెరుగుదల ఉండటం లేదని అన్నారు. 2020-21కు కేటాయించిన ప్రాజెక్టుకు ప్రస్తుతం రూ. 86,000 కోట్లు మాత్రమే అందిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పతనమవుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలు పెద్దయెత్తున అమ్మేందుకు సిద్ధమవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి ఇక డబ్బులు లేవని, పంటల బీమాకు కేటాయింపు తగ్గించారని అన్నారు. ఎరువుల సబ్సిడీ తగ్గించారని, దళిత, ఆదివాసీ స్కాలర్‌షిప్ పథకాలను తగ్గించారని పేర్కొన్నారు. సంక్షేమ పెన్షన్లలో ఎటువంటి పెరుగుదల లేదని శివదాసన్ అన్నారు. మంగళవారం బడ్జెట్ చర్చకు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తారు. బడ్జెట్ సమావేశాల మొదటి దశ గురువారం వరకు కొనసాగాల్సి ఉన్నప్పటికీ, మంగళవారం బడ్జెట్ సమాధానంతో ఇది ముగిసే అవకాశం ఉంది.

జనాభా లెక్కలు నిర్వహించాలి : రాజ్యసభలో సోనియాగాంధీ డిమాండ్

జనాభా లెక్కలు వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. రాజ్యసభలో సోమవారం ఆమె మాట్లాడుతూ.. దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు ఆహార భద్రతా చట్టం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ) కింద ప్రయోజనాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. జనాభా గణనను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులను 2011 జనాభా లెక్కల ప్రకారం గుర్తిస్తున్నామని, తాజా జనాభా సంఖ్యల ప్రకారం కాదని అన్నారు. 2013 సెప్టెంబర్‌లో యుపిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ 140 కోట్ల భారతీయులకు ఆహారం, పోషక భద్రతను నిర్ధారించే లక్ష్యంతో చేపట్టిన చర్యల్లో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే లబ్ధిదారుల కోటా ఇప్పటికీ నిర్ణయించబడుతుందని తెలిపారు. ఈ ఏడాది జనాభా గణన నిర్వహించే అవకాశం లేదని బడ్జెట్ కేటాయింపులు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. వెంటనే జనాభా లెక్కలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# సేంద్రియ ఆహారంతోనే ఆరోగ్యానికి మేలు



వీరవాసరం :నివాస్ న్యూస్ ప్రతినిధి సేంద్రియ ఆహారంతోనే ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని ఐసిడిఎస్ సిడిపిఒ టికెవి.లక్ష్మీకాంతం అన్నారు. వివిధ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. మండలంలో పెంచుతున్న పోషణ వాటికలను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ వాటికల్లో ఎనిమిది రకాల ఆకు కూరలతో పాటు వివిధ పండ్ల మొక్కలను కూడా పెంచుతున్నారు. వాటికల్లో పెంచిన ఆకు కూరలను, పండ్లను గర్భిణులకు అందజేస్తారు. ఈ సందర్భంగా చింతలకోటిగరువు ఆకుకూరలను పెంచిన అంగనవాడీ కార్యకర్త జానకి, సహాయకురాలు సావిత్రిని సిడిపిఒ అభినందించారు. అనంతరం రాయకుదురు జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించి సైకిల్ ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరోజిని, ఉపాధ్యాయులు, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడు : బేటీ బచావో బేటీ పడావో అంటూ స్థానిక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలిక ఉన్నత పాఠశాల వద్ద కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు నివారించాలని, బాలికల అక్రమ రవాణాఅరికట్టాలని, ఆడపిల్లలను చదువు మానిపిం చకుండా చదివించాలని తెలిపారు

# పేదలకు నీళ్లు లేవు.. నివాసాల్లేవు.. సైకిల్ ట్రాక్‌లు అవసరమా? : సుప్రీం కోర్టు





న్యూఢిలీ నివాస్ న్యూస్ ప్రతినిధి పేదలకు ఇళ్లు సమకూర్చేందుకు, శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వాల వద్ద డబ్బుల్లేవని, సైకిళ్ల కోసం ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయడం అవసరమా? అని సుప్రీంకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది. దేశంలో సైకిళ్ల కోసం ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. ”ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బు లేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటిది సైకిల్ ట్రాక్‌ల గురించి పగటి కలలు కంటున్నారు” అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. ”మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ, మీకు మాత్రం సైకిల్ ట్రాక్‌లు కావాలా..?” అంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# బర్డ్ ఫ్లూతోనే కోళ్లు మృత్యువాత


రాజమహేంద్రవరం:నివాస్ న్యూస్ ప్రతినిధి కోళ్ల మృత్యువాతకు బర్డ్‌ఫ్లూ వైరస్ కారణమని ధ్రువీకరణ అయ్యింది. తూర్పు గోదావరి జిల్లాలో 15 రోజులుగా అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోళ్ల నమూనాలను పూణేలో ల్యాబ్‌కు పంపించారు. ఈ వైరస్ బర్డ్ ఫ్లూగా నిర్ధారిస్తూ ల్యాబ్ నివేదికను సోమవారం పంపించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని గుర్తించిన పౌల్ట్రీకి ఒక కిలో మీటర్ పరిధిలో రెడ్ జోన్‌గా, మరో పది కిలో మీటర్ల వరకూ సర్వేలైన్స్ జోన్‌గా ప్రకటించారు. జిల్లాలో అనపర్తి, బిక్కవోలు, పెరవలి, ఉండ్రాజవరం, రాజానగరం, రంగంపేట మండలాల్లో అధికంగా పౌల్ట్రీలు ఉన్నాయి. గతేడాది డిసెంబరు నుంచి వైరస్ కారణంగా కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల 15 రోజులుగా సమస్య తీవ్ర రూపం దాల్చింది. జిల్లాలోని పౌల్ట్రీల్లో 2.13 కోట్ల కోళ్లు ఉంటే రోజుకు 80 లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం రోజుకు 60 లక్షల నుంచి 65 లక్షల గుడ్లు వస్తున్నాయి. గతంలో బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలకు 20 లారీల గుడ్లు ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం 10 నుంచి 12 లారీలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయి. బర్డ్ ఫ్లూగా నిర్ధారణ కావడంతో వైరస్ ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తూర్పుగోదావరి పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసరావు తెలిపారు.

# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!



మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యుాజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహ, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్



కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,

## నివాస్ న్యూస్ సినిమా

# సూపర్ హాల్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.